*This Question Paper contains 3 Printed Pages.*

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part A.***

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 30***

### మొదటి భాగం

అ. ఈ కింది వాటిలో **ఒక ప్రశ్నకు 10** వాక్యాలకు మించకుండా సమాధానం రాయండి. 5

1. తనతో కలిసి రైల్లో ప్రయాణం చేసిన పెద్దమనిషి పార్వతీశంపై ఏర్పరచుకొన్న అభిప్రాయమేమి?

2. హోటల్‌లో భోజనం చేసే సమయంలో పాటించవలసిన కనీస మర్యాదలేవో ఈ నవల ఆధారంగా తెల్పండి?

ఆ. ఈ కింది వాటిలో **ఒక పాత్ర** స్వభావాన్ని **6** వాక్యాలకు మించకుండా రాయండి. 3

3. కొలంబోలో థామస్‌కుక్ కంపెనీ బంట్రోతు

4. నిడదవోలు స్టేషనులో టికెట్లు ఇచ్చే గుమాస్తా

ఇ. ఈ కింది వాటిలో **ఒక సన్నివేశం** ద్వారా మీరు తెలుసుకున్న దేమిటో **ఆరు** వాక్యాలకు మించకుండా రాయండి. 3

5. నిడదవోలులో పార్వతీశం టిక్కెట్టు కొన్న విధానాన్ని బట్టి మీరేమి గ్రహించారు?

6. లిఫ్ట్ గది లోనికి రానని మొరాయించిన పార్వతీశం ప్రవర్తనను బట్టి మీరేమి గ్రహించారు?

## రెండవ భాగం

**అ.** ఈ కింది సన్నివేశాలలో **ఒకదానిలో** మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి **ఆరు** వాక్యాలకు మించకుండా రాయండి. 3

**7.** చిన్న స్టీమరు నుండి పెద్ద స్టీమరు లోకి ఎక్కే పార్వతీశం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

**8.** మద్రాసు సత్రంలో భోజన సన్నివేశంలో పార్వతీశం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

**ఆ.** ఈ కింది సంఘటనలలో **ఒకదానిని ఆరు** వాక్యాలకు మించకుండా పూరించండి. 3

**9.** ఒక కూలివాడిని కేక వేసి సామాను వాడి నెత్తిమీద పెట్టి బండ్ల దగ్గరికి వస్తున్నాను. ......................... ఎక్కడైనా పారేస్తే తీరిపోయేది.

**10.** ఒక సంగతి మట్టుకు ఇక్కడ రాయబుద్ధవుతోంది. పార్వతీశం చూచిన వాటిలో కల్లా గమ్మత్తుది "అద్దాల మేడ" ................................ ఇలా ఎన్నో రకాలు.

**ఇ.** ఈ కింది వాటిలో **ఒక అంశంపైన 15** వాక్యాలు మించకుండా వ్యాసం రాయండి. 5

**11.** ప్రపంచ శాంతి.

**12.** సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర.

**13.** నిరక్షరాస్య నిర్మూలన.

**ఈ.** ఈ కింది వాటిలో **ఒక** అంశంపైన లేఖ రాయండి. 5

**14.** మీ పాఠశాలకు సౌకర్యాలు కల్పించమని విద్యాశాఖాధికారి గారికి లేఖ రాయండి.

**15.** నీ మాతృదేశాన్ని గురించి పరిచయం చేస్తూ విదేశాలలో ఉన్న మీ కలం స్నేహితుడికి లేఖ రాయండి.

**16.** నీకు నచ్చిన పుస్తకాన్ని పరిచయం చేస్తూ నీ సోదరికి లేఖ రాయండి.

**ఉ.** ఈ కింది జాతీయాలలో **మూడింటిని** సొంతవాక్యాలలో ప్రయోగించండి. **3**

**17.** దోహదం

**18.** ఇంచుమించు

**19.** ఆటపట్టించు

**20.** అపురూపం

**21.** గుండె రాయిచేసుకొను

---

*This Question Paper contains 4 Printed Pages.*

**02T(B)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 20***

**సూచన :** విద్యార్థులు సమాధానాలు ఈ ప్రశ్నపత్రంలోనే నిర్దేశించిన విధంగా సంబంధిత ప్రశ్నల కింద ఇచ్చిన ఖాళీస్థలంలోనే రాయాలి.

### మొదటి భాగం

**అ.** ఈ కింది గద్యం చదివి దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4**

సమాజములో మతం అంతర్భాగం. మన సమాజంలో ఎన్నో మతాలున్నాయి. ఏ మతమైనా అందరికి ప్రయోజనాన్ని చేకూర్చే సిద్ధాంతాలనే కలిగి ఉంటుంది. ఇతరుల మతం కంటె తమ మతం గొప్పదని చెప్పుకొనువారు అవివేకులు. వారు తమ స్వార్థానికే ఇతర మతాలను దూషించుటకు ప్రయత్నిస్తారు. సర్వమతాలను సమానంగా భావించి మంచిని స్వీకరించువారే ఉత్తములు.

**ప్రశ్నలు :**

**1.** సమాజంలో అంతర్భాగమైనదేది?

..................................................................................................................

**2.** ప్రతి మతంలోని ప్రధాన సిద్ధాంతమేమి?

..................................................................................................................

**3.** ఎవరు అవివేకులు?

..................................................................................................................

4. ఉత్తములెవరు?

..........................................................................................................................................

ఆ. ఈ కింది పద్యాన్ని చదివి దాని కింద ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4

కమలములు నీట బాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమిలిన భంగిన్
తమతమ నెలవులు దప్పిన
దమ మిత్రులే శత్రులవుట తథ్యము సుమతీ।

**ప్రశ్నలు :**

5. కమలములు నీటిని విడిచిపెట్టి బయటకు వస్తే ఏమి జరుగుతుంది?

..........................................................................................................................................

6. ఎప్పుడు మిత్రులు శత్రువులవుతారు?

..........................................................................................................................................

7. తామరలకు మిత్రుడెవరు?

..........................................................................................................................................

8. ఈ పద్యానికి శీర్షికను సూచించండి?

..........................................................................................................................................

## రెండవ భాగం

ఆ. ఈ కింది వాక్యాలను ఆధునిక వచనం లోకి మార్చండి. 2

9. ప్రవరుడు హిమాలయ పర్వతమును చూచెను.

..........................................................................................................................................

10. గుండము చిన్నదైనను నీటికి కొదువ ఉండదు.

..........................................................................................................................................

ఆ. ఈ కింది వాక్యాలలో క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలు రాయండి. **2**

**11.** చెత్త కుండీలను ఏర్పాటు చేశారు.

..............................................................................................................

**12.** కపిల్ టెన్నిస్ ఆడుటలేదు.

..............................................................................................................

ఇ. ఈ కింది పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంలోకి మార్చండి? **2**

**13.** వాళ్ళ నాన్న ఆవేశపరుడని రచయిత చెప్పాడు.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

ఈ. ఈ కింది వాక్యంలో గీత గీసిన మాటను ప్రధానం చేస్తూ వాక్యాన్ని తిరిగి రాయండి. **1**

**14.** <u>ఆ చెట్టుకు</u> రెండే కొమ్మలున్నాయి.

..............................................................................................................

..............................................................................................................

ఉ. ఈ కింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి. **1**

**15.** సీతాకోక చిలుక కుర్రవానిచే పట్టుకోబడింది.

..............................................................................................................

..............................................................................................................

**ఉ.** ఈ కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి. **1**

**16.** సుమన్ పాట పాడుతున్నాడు. సుమన్ స్నానం చేస్తున్నాడు.

..................................................................................................................................

..................................................................................................................................

**ఊ.** ఈ కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి. **1**

**17.** శ్రీరామశర్మ రామ భక్తుడు. శ్రీరామశర్మ స్వయంగా పదకర్త.

..................................................................................................................................

..................................................................................................................................

**ౠ.** ఈ కింది వాటిలో రెండు జాతీయాలను వివరించండి. **2**

**18.** కంకణం కట్టుకొను

..................................................................................................................................

**19.** అందె వేసిన చేయి

..................................................................................................................................

**20.** కుందేటి కొమ్ము

..................................................................................................................................